క్లుప్తంగా

అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు



రెంటచింతల: మండలంలోని సత్రశాల ఏపీ జెన్‌కో టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ముందు ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద బుధవారం తనిఖీలు చేపట్టినట్లు మండల ఎన్నికల నియమ నిబంధనల పర్యవేక్షణ అధికారి కె. పాపయ్య తెలిపారు. ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. మే 13 నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు గ్రామాల్లో పర్యటిస్తూ చెక్‌పోస్టులను వద్ద అనుమానం వచ్చిన వాహనాలను తనిఖీ చేయడం జరుగుతోందన్నారు. ప్రజలు ఒక ప్రాంతం నుంచి వేరే ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఎన్నికల కోడ్ ఉన్నందున వాహనాల్లో పరిమితికి (రూ.50 వేలు) మంచి నగదు, అక్రమంగా మద్యం, ఎక్కువ మొత్తంలో బంగారం, వెండి, తదితర విలువైన వస్తువులు తరలింపును నియంత్రించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు కూడ గ్రామాల్లో ఎక్కడైనా ఎన్నికల నియమ నిబంధనలకు వ్యతిరేక పనులకు పాల్పడుతున్న విషయం తెలిసిన వెంటనే సి-విజిల్ యాప్ ద్వారా తమ బృందానికి సమాచారం అందించాలని కోరారు.

ఏపీటీడీసీ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ గా శివారెడ్డి





విజయపురి సౌత్: ఏపీ టూరిజం ఎంప్లాయిస్ రాష్ట్ర జేఏసీ చైర్మన్ గా విజయపురిసౌత్ లోని లాంచీ స్టేషన్ మేనేజర్ ఏఎస్ శివారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే లాంచీస్టేషన్‌కు చెందిన ఉద్యోగి పులుసు వీరారెడ్డి జేఏసీ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. ఏపీటీడీసీ ఎంప్లాయిస్ జేఏసీ లో విజయపురిసౌత్ కు చెందిన టూరిజం ఉద్యోగులకు కీలక పదవులు దక్కడంపై స్థానిక ఉద్యోగులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ఏపీ టూరిజం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఏకగ్రీవంగా ఎన్నికైన శివారెడ్డి, పులుసు వీరా రెడ్డిలను ఉద్యోగులు అభినందించారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ



మాచర్ల: పట్టణంలోని శ్రీరామకష్ణ సేవా సమితి దివ్య జననీ శారదామాత స్ఫూర్తితో బుధవారం ఉచిత కంప్యూటర్ శిక్షణ విద్యార్థుల కోసం ప్రారంభించినట్లు రామకష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సాంబేలు శాంతిబాయి హాజరయ్యారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంప్యూటర్ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణను మెట్టు గోవిందరెడ్డి ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. గత నెలలోనూ విద్యార్థులకు ఉచిత పాలిటెక్నిక్, ఎపిఆర్‌జెసి ఏర్పాటు ఉత్తేజపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు సురేష్‌కుమార్, నాగసాయి, సభ్యులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలో ఫస్ట్ ర్యాంక్



కారెంపూడి: స్థానిక ఆదర్శ పాఠశాల నిర్వహించిన ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలో మండలంలోని రెడ్డిపాలెం గ్రామ విద్యార్థి బిట్రా రుత్విక్ శ్రీనివాస్ 100కి 84 మార్కులు సాధించి ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ప్రిన్సిపాల్ ఎస్ నయోమి బుధవారం సాయంత్రం విడుదల చేసిన ప్రవేశ పరీక్ష ఫలితాల్లో రుత్విక్ శ్రీనివాస్ ప్రథమునిగా నిలిచారు. మండలంలోని పెదకొదమగుండ్ల గ్రామ శివారు రెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి వరకు చదువుకుని ఆరవ తరగతి ప్రవేశానికి ఆదర్శ పాఠశాల నిర్వహించిన ప్రవేశ పరీక్ష రాసి ప్రతిభ చూపాడు. ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థి రుత్విక్ శ్రీనివాస్‌ను ఎంఈఓలు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ వైఎస్సార్‌సీపీ

గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



మాదినపాడులో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి: అక్రమాలు, అన్యాయాలకు టీడీపీ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్‌గా మారితే , సంక్షేమం.. అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచిందని గురజాల అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాదినపాడులో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మాట్లాడుతూ 2014లో అధికారంలోకి రావడం కోసం టీడీపీ అడ్డగోలు హామీలు ఇచ్చిందని, కానీ ఒక్కటంటే ఒక్క హామీ కూడా నేరవేర్చలేదన్నారు. 2024లో మాయకూటమిగా ఏర్పడిన చంద్రబాబు ఇప్పుడు మళ్లీ అధికారం కోసం అమలు సాధ్యం కాని హామీలు ప్రకటించారని, చంద్రబాబు ప్రటించిన మేనిఫెస్టో అమలు చేయాలంటే రెండు, మూడు రాష్ట్రాల బడ్జెట్ అవసరమవుతుందని అన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను చూసి ఆర్థికవేత్తలు సైతం పెదవి విరుస్తున్నారని, ప్రజలంతా బాబు మేనిఫెస్టోని నమ్మవద్దని ఎమ్మెల్యే కాసు తెలిపారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో జనరంజకంగా ఉందని, ప్రజల ఆకాంక్షని నేరవేర్చే విధంగా ఉందన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేశామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నేరవేర్చబట్టే ధైర్యంగా ఓట్లు అడుగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి, సొసైటి అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, సర్పంచ్‌లు అనుముల అంజిరెడ్డి, తాటిపర్తి నర్శిరెడ్డి, ఎంపీటీసీ నంద్యాల వీరారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కోట కృష్ణ, నాయకులు అనుముల రామిరెడ్డి, చింతల దానియేలు, ఐలాపురం నరసింహారావు, కొత్రా కాశయ్య, నూకబత్తిన సుబ్బారావు, బత్తుల శాంతరావు పాల్గొన్నారు.

50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరిక



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న పీవీఆర్

మాచర్ల: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పేదలకు చేస్తున్న మేలును గమనించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు పార్టీ పట్ల ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 22వ వార్డులోపర్యటించిన సందర్భంగా టీడీపీని 50 కుటుంబాలు వీడి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. పలువురు మహిళలు, టీడిపి నాయకులు తమను మోసం చేశారన్నారు. పార్టీలో చేరిన 50 కుటుంబాల వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ కామన బోయిన కోటయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బత్తుల ఏడుకొండలు, బోయ రఘురామిరెడ్డి, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు అండగా నిలబడాలి

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పిన్నెల్లి సతీమణి రమాదేవి



25వ వార్డు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి రమాదేవి

మాచర్ల: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్ళ ప్రజలు, పేద మహిళలకు ఎంతో మేలు చేశారని, అలాంటి నాయకుడిని మళ్ళీ అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మీ పై ఉందని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమాదేవి అన్నారు. బుధవారం మాచర్ల పట్టణంలోని 10, 11, 22, 25 వార్డులకు చెందిన మున్సిపల్ మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కౌన్సిలర్ తాళ్ళ కొండలు, నరసింహారావు, తేరాల సిద్దమ్మ, శ్యామల, చంద్ర ఆధ్వర్యంలో పిన్నెల్లి రమాదేవి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సంక్షేమం పొందిన ప్రతి కుటుంబం సీఎం జగన్‌కు అండగా నిలబడి రాష్ట్రంలో సీఎం జగన్‌ను, నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ పిఆర్కేను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, బత్తుల ఏడుకొండలు, అబ్దుల్ జలీల్, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాసశర్మ, కౌన్సిలర్లు కె మురళి, కరిముల్లా, దస్తగిరి, మస్తాన్, షేక్ సుభాని, ఎం శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు ఆదిరాల నాగమణి, ఆయా వార్డు కౌన్సిలర్లు పలువురు మహిళలు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

టీడీపీ నేతల నీటి డ్రామాలు

మాచర్ల: తెలుగుదేశం పార్టీ నీటి పేరుతో డ్రామాలు మొదలుపెట్టింది. అక్కడకక్కడ చిన్న సమస్యలు ఏర్పడి పరిష్కరించే లోపు ధర్నాలు చేయించడం, వినతి పత్రాలిస్తూ నీటి రాజకీయాన్ని మొదలుపెట్టింది. నాలుగు రోజులుగా నియోజక వర్గంలో తమకు అనుకూలమైన టీడీపీ నాయకులను రెచ్చగొట్టి కొంత మందికి డబ్బులిచ్చి నీళ్ళ సమస్య ఎదుర్కొంటున్నామని గొడవ చేస్తున్నారు. పట్టణంలోని 31వ వార్డులో పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లక్షల రూపాయలతో గతంలో బోరు వేయించారు. ఆ బోరుకు సంబంధించి చిన్న సాంకేతిక సమస్య వల్ల ఒక్క రోజు నీరు రాలేదు. దీంతో ఆ వార్డులో ఉండే టీడీపీ నాయకులు వెంటనే ఆర్‌ఓ వద్దకు వెళ్ళి మంచినీటి సమస్య ఉందంటూ నానా యాగి చేశారు. ఓ వైపు వైఎస్సార్‌సీపీ నాయకులు, వార్డు కౌన్సిలర్లు షేక్ కరీముల్లా, వేల్పుల గురవయ్య నీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుని బోరు నుంచి మంచినీరు విడుదలయ్యేలా చేశారు. ఆ వార్డుకు చెందిన ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎమ్మెల్యే చొరవతో తాత్కాలిక సమస్య పరిష్కరిస్తే ఆ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అందుకు భిన్నంగా తెలుగుదేశం పార్టీ నాయకులు తమకు అనుకూలమైన మీడియాలో రాయించి మంచినీటి సమస్య మొత్తం తామే పరిష్కరించినట్లు చెప్పుకుంటున్నారు. పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎప్పుడో వేయించిన బోరు ద్వారా నీటి సమస్యను తీరిస్తే తాత్కాలికంగా ఒక్కరోజు ఇబ్బందిని అడ్డం పెట్టుకుని టీడిపి నాయకులు చేసిన డ్రామాను చూసి ఆ వార్డు ప్రజలు నవ్వుకుంటున్నారు.

ఘనంగా మే డే వేడుకలు



జెండా ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు



మే డే వేడుకల్లో పాల్గొన్న శ్రీ చక్ర డిజీఎం మూర్తి

విజయపురిసౌత్: మే డే వేడుకలను విజయపురి సౌత్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గ్రామంలో ఆటో ర్యాలీ చేపట్టారు. అనంతరం యూనియన్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా, వైస్ ప్రెసిడెంట్ శ్రీను, ఎమ్మార్పీఎస్ నాయకుడు ఊరే మార్క్, యూనియన్ నాయకులు షేక్ జానీ,నరేష్, ఖాసిమ్, చుట్ట శ్రీను, కుమార్, బుర్రకథ కళాకారుడు వంకాయలపాటి రామదాసు తదితరులు పాల్గొన్నారు. స్థానిక లాంచీ స్టేషన్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే వేడుకలను నిర్వహించారు. సీఐటీయూ యూనియన్ జనరల్ సెక్రటరీ పులుసు వీరారెడ్డి జెండా ఆవిష్కరించారు. సీఐటీయు నాయకులు మహేష్, స్వామి, రాజేష్, మల్లికార్జున, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీచక్ర సిమెంట్స్‌లో మేడే వేడుకలు

కారెంపూడి: మండలంలోని నరసింహపురిలోని శ్రీచక్ర సిమెంట్స్‌లో బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ఫ్యాక్టరీ ఆవరణలో మే డే జెండాను ఫ్యాక్టరీ డిజీఎం కేవీఆర్ మూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికులకు డిజీఎం మే డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఫ్యాక్టరీ ఏజీఎం పి బాల మురళీకృష్ణ, సలహాదారు రాజేంద్రప్రసాద్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బి సత్య లింగమూర్తి పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: పట్టణంలో పలు చోట్ల కార్మిక దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ యూనియన్, సున్నం మిలు వర్కర్స్ యూనియన్, రైస్ మిల్ అండ్ రిక్షా వర్కర్స్ యూనియన్, ఆటో వర్కర్, సివిల్ సప్‌లై ముఠా వర్కర్ యూనియన్, మున్సిపాలిటీ వర్కర్స్ ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో జెండా యూనియన్ గౌరవ అధ్యక్షులు తెలగపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎగుర వేశారు.

కరెంట్ షాక్ పెట్టి..ఆపై ఇనుసరాడ్‌తో కొట్టి హత్య

శంకరపురంలో సవతితల్లిని హత్య చేసిన కుమారుడు



హత్యకు గురైన బాణావత్ లక్ష్మీబాయి

దాచేపల్లి: సవతి తల్లిపై కక్ష్య పెంచుకున్నాడు. జన్మనిచ్చిన తల్లి తండ్రి లేకపోయినా అన్నీ తానై కన్న తల్లిలా చూసింది. సవతి తల్లిపై రోజు రోజుకీ కక్ష్య పెంచుకున్న కుమారుడు అతి దారుణంగా హత్య చేశాడు. తొలుత కరెంట్ షాక్ పెట్టి చంపేందుకు చూశాడు. కరెంట్ షాక్ తరువాత కదలటంతో ఇనుపరాడ్‌తో కొట్టి చంపాడు. ఈ ఘటన పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శంకరపురంలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. ఈ ఘటనలో బాణావత్ హరినాయక్ భార్య లక్ష్మీబాయి (45)ని ఆమె సవతి కుమారుడు దత్తునాయక్ దారుణంగా హత్యం చేయడం సంచలనం కలిగించింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హరినాయక్ మొదటి భార్య కుమారుడు దత్తు నాయక్ ఐదేళ్ళ వయసు ఉన్నపుడు తల్లి చనిపోవడంతో లక్ష్మీభాయిని హరినాయక్ వివాహం చేసుకున్నాడు. వివాహం అయిన నాటి నుంచి దత్తునాయక్ ఆలనా పాలనా అన్నీ లక్ష్మీభాయి చూసుకుంది. గత ఐదేళ్ల క్రితం హరినాయక్ కూడా చనిపోయాడు. దత్తునాయక్‌కు వివాహామైంది. ఈ నేపథ్యంలో లక్ష్మీభాయిని హత్య చేసేందుకు దత్తునాయక్ పక్కా ప్రణాళిక రూపొందించాడు. లక్ష్మీభాయి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో కరెంట్ స్తంభం నుంచి నేరుగా ఓ కేబుల్‌కి కరెంట్ సరఫరా తీసుకున్నాడు. లక్ష్మీభాయి కాళ్లకు పెడితే షాక్ తగిలి ఉచ్చు బిగించుకునేలా చేసుకున్నాడు. ఈ క్రమంలో ఇంట్లో నిద్రిస్తున్న లక్ష్మీభాయికి కరెంట్‌షాక్ పెట్టాడు. పెద్దగా కేకలు వేయడంతో కరెంట్ షాక్ నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసింది. దీంతో అప్పటికే సిద్ధంగా ఉంచుకున్న ఇనుపరాడ్‌తో లక్ష్మీభాయి తలపై మోది దారుణంగా హత్య చేశాడు. తీవ్ర రక్త స్రావంతో లక్ష్మీభాయి అక్కడికక్కడే మృతిచెందింది. నిందితుడు దత్తునాయక్ నేరుగా పోలీస్‌స్టేషన్‌కి వచ్చి లొంగిపోయి జరిగిన ఘటన గురించి పోలీసులకు చెప్పి నేరం అంగీకరించాడు. సీఐ ఎ. సురేంద్రబాబు, ఎస్ఐ దాసరి శివ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకుని లక్ష్మీభాయి మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు చెప్పారు.

పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గెలిపించండి

కారెంపూడిలో పీఆర్కే తల్లి రాములమ్మ ఎన్నికల ప్రచారం



రామకృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతున్న పీఆర్కే తల్లి రాములమ్మ



ఫ్యాన్ నమూనాతో ఉత్సాహంగా పీఆర్కే చెల్లెలు నాగమణి

కారెంపూడి: మండలంలోని పేటసన్నెగండ్ల శివారు సింగరుట్ల తండా, శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ కాలనీ, లక్ష్మీపురం, మిరియాల గ్రామాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ పీఆర్కే తల్లి పిన్నెల్లి రాములమ్మ, చెల్లెలు జవ్వాజి నాగమణి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును గుర్తు పెట్టుకుని తల్లి రాములమ్మ, చెల్లి నాగమణి కరపత్రాలను అందించి రామకృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విన్నవించారు. ఎంపీపీ బొమ్మిన సావిత్రి, జెడ్పీటీసీ షేక్ షఫీ, వైఎస్సార్‌సీపీ మండల ఎలక్షన్ ఇన్‌ఛార్జి దోర్నాల సాంబిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, మండల పార్టీ కార్యదర్శి పాతూరి రామిరెడ్డి, బొమ్మిన అల్లయ్య, మండల యువజన విభాగం అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, సొసైటీ అధ్యక్షులు కొమ్మిరెడ్డి నల్లగురవారెడ్డి, పార్టీ మండల నాయకులు కొమ్మిరెడ్డి ఎర్రగురవారెడ్డి, దారెడ్డి ప్రభాకరరెడ్డి, లక్ష్మీపురం సర్పంచ్ షేక్ బాలసైదులు, వజ్రాల వెంకటరామిరెడ్డి, కొమెర పిచ్చెయ్య, మామిడి అన్నారావు, చల్లా ప్రసాద్, జాన్‌పాల్ నాయక్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించుకుందాం



పాలువాయి గ్రామంలో ప్రచారం చేస్తున్న మాచర్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు

రెంటచింతల: రాష్ట్ర ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం అనేక పథకాలను అమలుచేస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డికి అండగా ఉండేందుకు వైఎస్సార్ సీపీ అభ్యర్థులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అటల్ కుమార్ యాదవ్‌లను గెలిపించుకుందామని ఆర్యవైశ్య సంఘం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం వారు మండలంలోని తుమృకోట, పాలువాయి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఆర్యవైశ్య కుటుంబాలను కలిసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులైన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పి. అనిల్ కుమార్ యాదవ్‌ను గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించామన్నారు. 2019 నుంచి 2024 వరకు నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిని, ప్రజలకు కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న అనేక సంక్షేమ పథకాలను అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నర్శింహారావు, రెంటచింతల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొకెండ్ల బ్రహ్మం, మాచర్ల పట్టణ అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు చిలంచర్ల సత్యం, కొత్తమాసు బ్రహ్మారావు, మారం వాసు, చిన్ని మంత్రయ్య, గుండా గుర్నాధం, ఖండే అమరలింగం, కొక్కెండ్ల పెద నర్శింహారావు, జి. కృష్ణ పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



దాచేపల్లి 7వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

దాచేపల్లి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురజాల అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి. అనిల్‌కుమార్ యాదవ్‌ని గెలిపించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. దాచేపల్లి 7, 8 వార్డులో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించి జగనన్న చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమం పథకాలు మళ్లీ అమలు చేయాలన్నా, వలంటీర్ వ్యవస్థ కొనసాగాలన్నా ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్‌లు కొప్పుల రవికుమార్, కనమర్లపూడి గోపి, మార్కెట్ యార్డు డైరెక్ట్ యర్రంశెట్టి సైదారావు, కో ఆప్షన్ సభ్యుడు గుంజా వెంకటప్పయ్య, నాయకులు పొనాది వెంకటనారాయణ, వట్టెం నరేంద్ర, కొమ్మా కరుణకర్, ముద్ర శ్రీనివాసరావు, నాగుల్‌మీరా, గని, అర్జున్ పాల్గొన్నారు.